www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -115 శనివారం 6 జూలై 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

## హత్రాస్ బాధితులను పరామర్శించిన రాహుల్ గాంధీ



**హత్రాస్, జూలై 05,ప్రజావినికిడి:**

లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ శుక్రవారం హత్రాస్‌ను సందర్శించి, తొక్కిసలాట మృతుల కుటుంబాలను పరామర్శించారు. మతపరమైన కార్యక్రమానికి తగిన పోలీసు ఏర్పాట్లు చేయలేదని, ఇదే తొక్కిసలాటకు దారితీసిందని మృతుల బంధువులు చెప్పారని ఆయన తెలిపారు. ఈ విషాదాన్ని రాజకీయం చేయదలచుకోలేదని రాహుల్ గాంధీ అన్నారు. కాగా మృతుల కుటుంబాలకు మరింత పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. "ఇది బాధాకరమైన సంఘటన. చాలా మంది మరణించారు. నేను ఈ విషయాన్ని రాజకీయ కోణం నుండి చెప్పదలచుకోలేదు, కానీ పరిపాలనలో లోపాలు ఉన్నాయి, ముఖ్యమైన విషయం ఏమిటంటే%ొ% వారు పేదవారు కాబట్టి గరిష్ట పరిహారం ఇవ్వాలి. నష్టపరిహారం విషయంలో జాప్యం జరిగితే ఎవరికీ ప్రయోజనం ఉండదని యూపి సీఎం యోగి ఆదిత్యనాథ్‌ని కోరుతున్నాను వారు షాక్‌లో ఉన్నారు, నేను వారి పరిస్థితిని అర్థం చేసుకోవాలనుకున్నాను%ొ%" అని రాహుల్ గాంధీ సమావేశం అనంతరం తెలిపారు.

# టిజిపిఎస్సీ కార్యాలయ ముట్టడి ఉద్రిక్తం

- ఎక్కడికక్కడ నిరసనకారుల అడ్డగింపు
- టీఎస్‌పీఎస్సీ ముట్టడిని అడ్డుకున్న ప్రభుత్వం
- గ్రూప్-1 మెయిన్స్ కు 1:100 పిలవాలని ప్రధాన డిమాండ్
- తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడికక్కడే అడ్డుకున్న పోలీసులు
- హైదరాబాద్ వచ్చే వాహనాలు క్షుణ్ణంగా తనిఖీలు
- మెట్రో స్టేషన్లపైనా పోలీసుల నిఘా



**హైదరాబాద్:జూలై 05,ప్రజావినికిడి:**

గ్రూప్ పోస్టుల పెంపుదల, గ్రూప్ 1 మెయిన్స్‌కు 1:100 నిష్పత్తి, జాబ్ క్యాలెండర్, జీవో 46 రద్దు తదితర డిమాండ్లతో నిరుద్యోగులు పోరాటం చేస్తున్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని టీజీపీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించాలని పిలుపునిచ్చారు. 30 లక్షల మందితో 'నిరుద్యోగ యాత్ర' నిర్వహిస్తున్నట్లు తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ప్రకటించింది. అయితే నిరుద్యోగ యాత్రపై పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎక్కడికక్కడ ఆందోళనకారులను అదుపులోకి తీసుకుంటున్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పికెటింగ్‌లు నిర్వహించగా, టీజీపీఎస్సీ కార్యాలయం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. నిరసనను అడ్డుకునేందుకు వాటర్ క్యానన్లు ఏర్పాటు చేశారు. నగరంలోని అన్ని మెట్రో స్టేషన్లలో కూడా తనిఖీలు చేస్తున్నారు. అమీర్ పేట్, ఆర్టీసీ క్రాస్ రోడ్, దిల్ షుక్ నగర్ మెట్రో స్టేషన్లలో ప్రయాణికులను తనిఖీ చేసి పంపుతున్నారు. మెట్రోలో టీజీపీఎస్సీకి వస్తామని పోలీసులు కాపలా కాస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలువురు నిరుద్యోగ జేఏసీ, బీజేవైఎం నేతలను అరెస్టు చేశారు. నగరంలో పోలీసు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బోనగిరి మహేందర్, కార్యదర్శి యుగేందర్‌లను కూడా అదుపులోకి తీసుకుని వన్‌టౌన్ స్టేషన్‌కు తరలించారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటకు చెందిన విద్యార్థి నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. హాజీపూర్ కూడలిలో సిద్ధాపూర్ పోలీసులు అరెస్ట్ చేసి అచ్చంపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సేవాలాల్ సేన రాష్ట్ర కో-కన్వీనర్ హుస్సేన్ నాయక్ సహా మరో 20 మందిని ముందస్తు అరెస్టు చేశారు. వనపర్తి జిల్లా పాన్‌గల్ మండలం కేతేపల్లికి చెందిన అర్జున్, నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌కు చెందిన నగేష్‌లను వనపర్తి పట్టణ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

## జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తాం

### : రేవంత్ రెడ్డి హామీ

**నిరుద్యోగ యువత నిరసనలపై స్పందించిన ముఖ్యమంత్రి**

**పార్టీకి చెందిన విద్యార్థి, యువత, నేతలు, అధికారులతో చర్చలు**

**ఉద్యోగ భర్తీకి కృతనిశ్చయంతో ఉన్నట్లు వెల్లడి**



**హైదరాబాద్:జూలై 05,ప్రజావినికిడి:** జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నిరుద్యోగ యువత నిరసనలపై ఆయన శుక్రవారం స్పందించారు. వారి ఆందోళనలు, డిమాండ్లపై చర్చించారు. పార్టీకి చెందిన విద్యార్థి, యువజన, నేతలు, అధికారులతో ఆయన చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. కొన్ని పార్టీలు, స్వార్థపూరిత శక్తుల కుట్రలకు నిరుద్యోగులు బలి కావొద్దని సూచించారు. అసెంబ్లీ సమావేశాలలో చర్చించిన అనంతరం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.

## కేసీఆర్‌కు, బీఆర్ఎస్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు

తన ప్రతిష్టకు భంగం కలిగేలా వీడియోలు పెట్టారని ఆవేదన

తప్పుడు ప్రచారం చేసినందుకు లిఖితపూర్వక క్షమాపణ చెప్పాలని డిమాండ్



**హైదరాబాద్:జూలై 05,ప్రజావినికిడి:**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి మంత్రి సీతక్క శుక్రవారం లీగల్ నోటీసులు జారీ చేశారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారంటూ ఈ లీగల్ నోటీసులు ఇచ్చారు. తన ప్రతిష్టకు భంగం కలిగేలా వీడియో పెట్టారని ఆరోపించారు. తనపై చేసిన తప్పుడు ప్రచారానికి గాను లిఖితపూర్వకంగా క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఇందిరమ్మ రాజ్యం... ఇసుకరాళ్ల రాజ్యం పేరుతో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని పేర్కొన్నారు. జూన్ 24వ తేదీన బీఆర్ఎస్ అధికారిక సోషల్ మీడియా పేజీలో ఈ పోస్టులు పెట్టారు. నిరాధార ఆరోపణలు చేశారని, ఇది సరికాదని ఆమె పేర్కొన్నారు. తమపై చేసిన ఆరోపణలకు గాను తక్షణమే

## నేడు ప్రజాభవన్‌లో ఇరు రాష్ట్రాల సిఎంల భేటీ



2లో.

విభజన అంశాలతో పాటు విద్యుత్ సంస్థలపై చర్చ

10 అంశాలపై చర్చించాలని ఎజెండాతో ముందుకు

## బిఆర్ఎస్ కీలక సమావేశం

## ఆరుగురు ఎమ్మెల్యేలు డుమ్మా..

జిహెచ్ఎంసి కార్పొరేటర్ లతో చర్చలు

మేయర్ , డిప్యూటీ మేయర్ పై అవిశ్వాసం పెట్టాలని నిర్ణయం

అవసరమైతే కౌన్సిల్ హాలులోనే భైఠాయింపు

4లో.





## తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారిగా సుదర్శన్ రెడ్డి

**హైదరాబాద్:జూలై 05,ప్రజావినికిడి:**

తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో)గా సుదర్శన్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు వెలువరించింది. ప్రస్తుత సీఈవో వికాస్‌రాజ్‌ను ఈసీ రిలీవ్ చేసింది. నూతన సీఈవోగా నియమితులైన సుదర్శన్‌రెడ్డి ప్రస్తుతం జీఏడీ ముఖ్యకార్యదర్శిగా ఉన్నారు.

# ఇది ముమ్మాటికీ అప్రజాస్వామ్యపాలన

**: హరీశ్ రావు**

**నిరుద్యోగుల గొంతులను, హక్కులను రేవంత్ రెడ్డి సర్కార్ అణగదొక్కుతోందని మండిపాటు**

**సమస్యలు పరిష్కరించే దాక, డిమాండ్లు సాధించే దాకా వదిలిపెట్టేది లేదని వ్యాఖ్య**

**అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్**

హైదరాబాద్:**జూలై 05,ప్రజావినికిడి:**
టీజీపీఎస్‌ను ముట్టడించిన నిరుద్యోగులు, విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. హామీలు ఇచ్చి, మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా డిమాండ్ల సాధనే లక్ష్యంగా.. టీజీపీఎస్సీ వద్ద శాంతియుత నిరసన తెలియజేసేందుకు వెళ్తున్న విద్యార్థులు, నిరుద్యోగులు, విద్యార్థి సంఘాల నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేసి నిర్బంధించడాన్ని ఆయన హేయమైన చర్యగా పేర్కొన్నారు. ప్రజాపాలనలో శాంతియుతంగా నిరసన తెలియజేసే హక్కు కూడా నిరుద్యోగులకు లేదా అని ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రశ్నించారు. తమ గోసను రిప్రజెంటేషన్ ద్వారా చెప్పుకునే అవకాశం కూడా లేదా అని నిలదీశారు.

ఒక వైపు ప్రజా పాలన అని ప్రచారం చేసుకుంటూ నిరుద్యోగుల గొంతులను, హక్కులను రేవంత్ రెడ్డి సర్కార్ అణగదొక్కుతోందని ఫైర్ అయ్యారు. ఇది ముమ్మాటికీ ప్రజాపాలన కాదని, అప్రజాస్వామ్యపాలన అని దుయ్యబట్టారు. ఉద్యోగాల కోసం పుస్తకాలు పట్టుకుని చదవాల్సిన విద్యార్థులను నడిరోడ్డుకు ఈడ్చి ధర్నాలు, ఆందోళనలు చేసే దుస్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని విమర్శించారు. ఎన్నికల ముందు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖం తిప్పుకుంటే విద్యార్థులకు నిరుద్యోగులకు తోడు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు.

సమస్యలు పరిష్కరించే దాక, డిమాండ్లు సాధించే దాకా వదిలిపెట్టేది లేదని చెప్పారు. విద్యార్థులు, నిరుద్యోగుల తరపున గొంతెత్తుతామని స్పష్టం చేశారు. నిర్విరామ పోరాటం చేస్తామన్నారు. విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు, నిరుద్యోగుల అరెస్టులను తక్షణం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. నిర్బంధించిన వారిని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీశ్ రావు చెప్పుకొచ్చారు.



## నిరుద్యోగులు, విద్యార్థి సంఘాల నాయకుల అరెస్టును ఖండించిన కేటీఆర్

టీజీపీఎస్సీ వద్ద ఉద్యోగాల సాధన కోసం డిమాండ్ చేస్తున్న నిరుద్యోగులు, విద్యార్థి సంఘాల నాయకులు, వందల మంది విద్యార్థులపై పోలీసుల ద్వారా అణిచివేత కార్యక్రమాలను చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని అన్నారు. శాంతియుతంగా నిరసన తెలియజేయాలనుకున్న విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. నిర్బంధించిన వారిని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు బీఆర్ఎస్ అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు.

# బస్సులోనే ప్రసవం..
## మహిళా కండక్టర్ మానవత్వం



హైదరాబాద్:**జూలై 05,ప్రజావినికిడి:**
తెలంగాణ ఆర్టీసీ బస్సులో పురిటి నొప్పులతో బాధపడుతున్న ఓ గర్భిణికి ఆర్టీసీ కండక్టర్ పురుడు పోసి మానవత్వం చాటుకున్నారు. హైదరాబాద్ ముషీరాబాద్ డిపోనకు చెందిన 1 జెడ్ రూట్ బస్సులో శుక్రవారం ఉదయం శ్వేతా రత్నం అనే గర్భిణీ ఆరాంఘర్ లో ఎక్కారు. బహదూర్ పూర వద్దకు రాగానే ఆమెకు పురిటి నొప్పులు తీవ్రమయ్యాయి. ఈ విషయాన్ని గమనించిన కండక్టర్ ఆర్.సరోజ అప్రమత్తమై మహిళా ప్రయాణికుల సాయంతో సాధారణ ప్రసవం చేశారు. ఆమె పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చారు.అనంతరం మెరుగైన వైద్యం కోసం సమీపంలోని గవర్నమెంట్ మెటర్నటీ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం తల్లిబిడ్డా క్షేమంగా ఉన్నారు. బస్సులోనే కాన్పు చేసి మానవత్వం చాటుకున్న కండక్టర్ సరోజతో పాటు సహా మహిళా ప్రయాణికులను టిజిఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అభినందనలు తెలియజేశారు. అప్రమత్తమై సకాలంలో స్పందించడం వల్లే తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడంతో పాటు సేవా స్ఫూర్తిని ఆర్టీసీ సిబ్బంది చాటుతుండటం ప్రశంసనీయమని అన్నారు.

# నేను పార్టీ మారను.. మా అమ్మ పార్టీ మారదు

**: పటోళ్ల కార్తీక్ రెడ్డి**



హైదరాబాద్:**జూలై 05,ప్రజావినికిడి:**
నేను పార్టీ మారను.. మా అమ్మ పార్టీ మారదు.. బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటాం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కుమారుడు పటోళ్ల కార్తీక్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో కార్తీక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

హైదరాబాద్ : నేను పార్టీ మారను.. మా అమ్మ పార్టీ మారదు.. బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటాం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కుమారుడు పటోళ్ల కార్తీక్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో కార్తీక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.ఆ రోజు ప్రత్యేక పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ నుండి మారాం. కానీ రాజకీయ అవసరాల కోసం, పదవుల కోసం మారలేదు. పార్టీలు మారే సంస్కృతి కూడా మాకులేదు. తెలంగాణలో కక్షపూరిత రాజకీయాలు కొనసాగుతున్నాయి. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల మీద కేసులు నమోదు చేస్తున్నారు. ప్రజా సమస్యలపై కొట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మీద కూడా కేసులు నమోదు చేస్తున్నారు. ఇలా ఎమ్మెల్యేలపై కేసులు ఎక్కడా నమోదు కాలేదు అని కార్తీక్ రెడ్డి గుర్తు చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నది. ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలను కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. రాహుల్ గాంధీనేమో పార్టీ ఫిరాయింపులు సరికాదు అని చెబుతారు. రాష్ట్రంలో మాత్రం రేవంత్ రెడ్డి ఫిరాయింపులకు పాల్పడుతున్నారు. టీ పీసీసీ.. ఏఐసీసీలో భాగం కాదా..? అని కార్తీక్ రెడ్డి ప్రశ్నించారు.

# జాతీయ రహదారిపై చోరీలకు పాల్పడే పార్థి ముఠా అరెస్ట్..

## పార్థి ముఠాపై నిఘా పెట్టిన నల్గొండ పోలీసులు

**న ముఠాను గుర్తించి వెంబడించిన పెట్రోలింగ్ పోలీసులు**

**పెద్ద అంబర్‌పేట సమీపంలోని ఓఆర్ఆర్ వద్ద అదుపులోకి**




హైదరాబాద్:**జూలై 05,ప్రజావినికిడి:**
జాతీయ రహదారిపై వరుస చోరీలకు పాల్పడుతున్న పార్థి గ్యాంగ్‌ను హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డు వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో నిందితులు కత్తులతో ఎదురుదాడికి దిగడంతో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. హైదరాబాద్ పెద్ద అంబర్‌పేట వద్ద ఈ ఘటన జరిగింది. జాతీయ రహదారిపై పార్కింగ్ వాహనాలే లక్ష్యంగా పార్థి ముఠా ఇటీవల చెలరేగిపోతోంది. వరుస చోరీలపై అప్రమత్తమైన నల్గొండ పోలీసులు నిఘా పెట్టారు. ఈ తెల్లవారుజామున పెట్రోలింగ్ పోలీసులు దొంగల ముఠాను గుర్తించి వెంబడించారు. ఈ క్రమంలో రాచకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వచ్చాక అక్కడి పోలీసులను అప్రమత్తం చేయడంతో వారు కూడా రంగంలోకి దిగారు. పెద్ద అంబర్‌పేట సమీపంలోని ఓఆర్ఆర్ వద్ద నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అంతకుముందు నిందితులు కత్తులతో పోలీసులపై దాడికి యత్నించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు గాల్లోకి కాల్పులు జరపడంతో దొంగలు వెనక్కి తగ్గడంతో అరెస్ట్ చేశారు.

# నేడు ప్రజాభవన్‌లో ఇరు రాష్ట్రాల సిఎంల భేటీ





హైదరాబాద్:**జూలై 05,ప్రజావినికిడి:**
రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, రేవంత్‌రెడ్డి నేడు (శనివారం) ప్రజాభవన్ వేదికగా సాయంత్రం 6 గంటలకు సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలోనే 10 అంశాల అజెండాగా వారు ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ సమావేశంలో భాగంగా ఇరు రాష్ట్రాల ఉప ముఖ్యమంత్రులతో పాటు ఎపి నుంచి ముగ్గురు మంత్రులు అనగాని సత్యప్రసాద్, బిసి జనార్ధన్‌రెడ్డి, కందుల దుర్గేష్‌లతో పాటు తెలంగాణ నుంచి నలుగురు మంత్రులు పాల్గొనే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. వీరితో పాటు ఎపి సిఎస్, తెలంగాణ సిఎస్‌లతో పాటు ఇరు రాష్ట్రాలకు చెందిన ఆర్థిక, ఇతర శాఖల కార్యదర్శులు పాల్గొననున్నారు.

ఈ సిఎంల భేటీకి సంబంధించి ప్రగతిభవన్‌లో ఇప్పటికే అధికారులు ఏర్పాట్లు చేశారు. విభజనకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న అంశాలపై వీరిద్దరూ భేటీ కావటం ఇదే తొలిసారి. మార్చి నెలలో సిఎం చొరవతో ఢిల్లీలో ఎపి భవన్‌కు సంబంధించిన విభజన వివాదం పరిష్కారమైన విషయం తెలిసిందే. రాష్ట్ర విభజన సమస్యల పరిష్కారం కోసం ఈ నెల ఆరో తేదీన భేటీ అవుదామన్న ప్రతిపాదనను ఎపి సిఎం చంద్రబాబునాయుడు ఇటీవల తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ముందుంచారు. దానికి అంగీకరించిన తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి ప్రజాభవన్ వేదికగా భేటీకి నేడు మూహూర్తం ఖరారు చేశారు.%ఈ సమావేశంలో భాగంగా 10 అంశాల గురించి ఇరు రాష్ట్రాల సిఎంల భేటీలో చర్చించాలని నిర్ణయించారు. ఈ 10 అంశాల్లో భాగంగా 9,10 షెడ్యూల్‌లోని ఆస్తుల విభజన, విభజన చట్టంలో ప్రస్తావన లేని సంస్థల విభజన, ఎపిఎస్ఎఫ్‌సి, విద్యుత్ బకాయిలు, ఉద్యోగుల మార్పిడి, వృత్తిపన్ను పంపకం, హైదరాబాద్‌లోని భవనాల తిరిగి అప్పగింత, ఉమ్మడి సంస్థల వ్యయాల తిరిగి చెల్లింపు అంశాలపై చర్చించే అవకాశం ఉంది. ఈ కీలక భేటీలో నీటి వాటాల జోలికి వెళ్లవద్దని ఇరు ప్రభుత్వాలు నిర్ణయించినట్టుగా సమాచారం.

రూ.24 వేల కోట్లు ఎపి ప్రభుత్వం నుంచి%ా..

%ఈ సందర్భంగా ప్రధానంగా షెడ్యూల్ 9, షెడ్యూల్ 10లో ఉన్న సంస్థల విభజన అంశాలతో పాటు విద్యుత్ సంస్థలకు సంబంధించి రెండు రాష్ట్రాల మధ్య బకాయిలపై చర్చించే అవకాశమున్నట్టుగా తెలిసింది. దాదాపు రూ.24 వేల కోట్లు ఎపి ప్రభుత్వం తెలంగాణకు చెల్లించాల్సి ఉంది. కానీ, రూ.7 వేల కోట్లు తెలంగాణ తమకు చెల్లించాల్సి ఉందని ఎపి పేర్కొంటుంది. కొత్త ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన తర్వాత విభజనకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు.

ఇటీవలే మైనింగ్ కార్పొరేషన్‌కు సంబంధించిన నిధుల పంపిణీకి పడిన చిక్కుముడి కూడా వీడిపోయింది. షెడ్యూల్ 9లో ఉన్న మొత్తం 91 సంస్థలు ఆస్తులు, అప్పులు, నగదు నిల్వల పంపిణీపై కేంద్ర హోం శాఖ షీలాబీడే కమిటీని వేసింది. వీటిలో 68 సంస్థలకు సంబంధించిన పంపిణీకి అభ్యంతరాలేమీ లేవని ఇరు రాష్ట్రాలు పేర్కొనగా మిగతా 23 సంస్థల పంపిణీపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. పదో షెడ్యూల్‌లో ఉన్న 142 సంస్థల్లో తెలుగు అకాడమీ, తెలుగు యూనివర్సిటీ, అంబేద్కర్ యూనివర్సిటీ వంటి 30 సంస్థల పంపిణీపై ఇంకా వివాదాలు కొనసాగుతున్నాయి.ఎపి పౌరసరఫరాల సంస్థ విభజనకు ముందు తెలంగాణ రూ. 354 కోట్లకు పైగా రుణాలను తెలంగాణ ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. కేంద్రం నుంచి తమకు రావాల్సిన సబ్సిడీ బకాయిలను ఎపికి బదిలీ చేయాలని తెలంగాణ వాదిస్తోంది. సింగరేణి సంస్థ పూర్తిగా తెలంగాణదేనని, అనుబంధం కంపెనీ అప్మెల్‌ను తమకే కేటాయించాలని తెలంగాణ కోరుతుంది. ఎపి మాత్రం సింగరేణి సహా అప్మెల్‌ను విభజన చేయాలని సూచిస్తోంది.రాష్ట్ర విభజనతో రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం గతంలో పలుసార్లు అధికారికంగా చర్చలు జరిపినప్పటికి పురోగతి లేకపోవడంతో ఈ దఫా చంద్రబాబు, రేవంత్‌రెడ్డిల భేటీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఉమ్మడి రాజధాని హైదరాబాద్ గడువు ముగిసిపోయిన నేపథ్యంలో విభజన సమస్యలపై జరుగనున్న చర్చలు మరింత ఆసక్తి రేపుతున్నాయి.

గతంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సారథ్యంలో జరిగిన సదరన్ జోన్ కౌన్సిల్ సమావేశాల పాటు రెండు రెండు రాష్ట్రాల మధ్య 30 సమావేశాలు జరిగిన విభజన వివాదాలు పదేళ్ల నుంచి పరిష్కారం కాలేదు. తరుచూ ఆస్తుల పంపకం, అప్పుల చెల్లింపు, జల వివాదాలపై రెండు రాష్ట్రాల మధ్య తగాదాలు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో నేడు జరిగే భేటీలో చర్చించాల్సిన ఎజెండా అంశాలపై రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ముందస్తు కసరత్తుతో సిద్ధమయ్యాయి.

తెలంగాణ నుంచి ఎపికి రావాల్సిన బకాయిలు, ఆస్తులు ఏమున్నాయన్న కోణంలో ఎపి ప్రభుత్వం సమాచారం సేకరణతో సిద్ధమైంది. ముందుగా పరిష్కారానికి వీలున్న సమస్యలపై నేటి భేటీలో రెండు రాష్ట్రాల సిఎంలు నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలుస్తోంది.

ముఖ్యంగా దక్కన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ల్యాండ్ హోల్డింగ్స్ లిమిటెడ్ (దిల్) సంస్థకు హైదరాబాద్ సహా జిల్లాలో ఉన్న 238ఎకరాల భూములను కమిషన్ నుంచి తెలంగాణ ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేయగా, 2015లో ఎపి హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది. దిల్ ఆస్తుల విభజన చేయాలని నిపుణల కమిటీ సిఫారసులను తెలంగాణ వ్యతిరేకిస్తుంది. విభజన చట్టంలో పొందుపరుచని 12సంస్థల విభజనకు ఎపి పట్టుబడుతుండగా తెలంగాణ వ్యతిరేకిస్తుంది. ఆర్టీసి ఆస్తుల విభజన జరగకపోవడం కీలకమైన మరో సమస్యగా ఉంది. అలాగే ట్రాన్స్‌కో, ఉన్నత విద్యా మండలి, పట్టణాభివృద్ధి శాఖ పరిధిలోని ఎపి హౌసింగ్ బోర్డు నుంచి కొన్ని వేల కోట్ల రూపాయల మేర పెండింగ్ బకాయిలు తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎపికి రావాల్సి ఉంది. ఎపి ఫైనాన్స్ కమిషన్ విభజన కూడా మరో చిక్కుముడిగా తయారైంది.

%రెండు రాష్ట్రాల మధ్య సమస్యలలో ఉద్యోగుల విభజన అంశం మరో కీలకాంశంగా ఉంది. ఇప్పటికే కొంత మంది ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు అక్కడి వారు ఇక్కడ ఇక్కడి వారు అక్కడ పని చేస్తున్నారు. ఎపికి అలాట్ చేసిన వారు కూడా తెలంగాణలో పని చేస్తున్న పరిస్థితి. అలాంటి వారి విషయంలో ఏం చేయాలన్న దానిపై క్లారిటీకి రావాలని ఎపి ప్రభుత్వం భావిస్తోంది. ఇక ఎపి నుంచి తమను రిలీవ్ చేయాలని తెలంగాణ ఉద్యోగుల కోరుతున్నారు. ప్రస్తుతం ఎపిలో 712 మంది స్థానికత ఉన్న ఉద్యోగులు పని చేస్తున్నారు. సచివాలయం, హెచ్‌ఓడిలు, 9, 10వ షెడ్యూల్ సంస్థల్లో పని చేస్తున్న 224 మంది రాష్ట్ర కేడర్ ఉద్యోగులను కూడా రిలీవ్ చేయాలని కోరుతున్నారు.

# జ్యేష్ఠ అమావాస్య నాడు అన్నదానం



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
తెలంగాణ బజరంగ్ సేన ఆధ్వర్యంలో కోఠి లోని నల్ల పోచమ్మ దేవాలయంలో జ్యేష్ఠ మాస అమావాస్య సందర్భంగా బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణరావు దేవాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానంలో వారి చేతుల మీదుగా వడ్డించారు. కార్యక్రమంలో రవి, శ్రీకాంత్,నాని,ఆదిత్య, నరేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిషరీస్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ ల సమావేశం...

**పాల్గొన్న మేడ్చల్ డిఎఫ్ సిఎస్ చైర్మన్ మన్నే రాజు..**




ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
తెలంగాణ రాష్ట్ర మత్స్యశాఖ కార్యాలయంలో అడిషనల్ కమిషనర్ తో శుక్రవారం 33 జిల్లాలకు చెందిన ఫిషరీస్ కోపరేటివ్ సొసైటీ చైర్మన్ల సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ డిఎఫ్ సిఎస్ చైర్మన్ మన్నె రాజు.

## జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ను సన్మానించిన ఎంఈఓ రామ్ రెడ్డి, మండల పాఠశాల ప్రధానోపాధ్యాయులు



ప్రజావినికిడి,(శంషాబాద్):జులై 05:
శంషాబాద్ మండల జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్ పదవి ఐదు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంఈఓ రామ్ రెడ్డి, మండల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది.

## నాగోల్ సిఐ సుధీర్ కృష్ణ నీ కలిసి శుభాకాంక్షలు తెలిపినబిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేందర్ యాదవ్...



ప్రజావినికిడి,(నాగోల్):శుక్రవారం రోజు నాగోల్ పోలీస్ స్టేషన్ లో నూతన సిఐ సుధీర్ కృష్ణ నీ మర్యాద పూర్వకంగా కలిసి వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేందర్ యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,నాగోల్ డివిజన్ లో అన్ని కాలనీలలో పెట్రోలింగ్ నీ పెంచాలి అని, డివిజన్ లో చైన్ స్నాచింగ్ అలాగే యువకులు చెడు అలవాటులకు పోకుండా వాటిని అరికట్టాలని కోరడం జరిగింది.వీరితో పాటు నాయకులు వస్పరి మల్లేష్,రావుల శ్రీనివాస్,నవీన్,శివ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డ్ ఇవ్వాలి.. ఉద్యమకారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి..

**మహేశ్వరం నియోజకవర్గం ఉద్యమకారుల కో కన్వీనర్ కాకి నరసింహ ముదిరాజ్..**



ప్రజావినికిడి,(కందుకూరు):
కందుకూరు మండలం మీరా?న్ పేట గ్రామం. మహేశ్వరం నియోజకవర్గం ఉద్యమకారులకు కో కన్వీనర్ కాకి నరసింహ ముదిరాజ్ మాట్లాడుతూ, లబ్ధిదారులందరికీ రేషన్ కార్డు ఇవ్వాలని గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ఉద్యమకారులకు ఇంటి స్థలం పింఛను ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని తెలంగాణ కోసం భార్య పిల్లల్ని వదిలిపెట్టి రోడ్లు మీదికి వచ్చామని తెలంగాణ వచ్చిన తర్వాత కనీసం ఉద్యమకారులను ఏ ప్రభుత్వం గుర్తించలేదని ఇప్పుడైనా ఈ ప్రభుత్వ గుర్తించాలని తెలంగాణ కోసం పోరాడి కొట్లాడి తెలంగాణ కోసం పాటుపడ్డ ఉద్యమకారులను త్వరగా గుర్తించి ఉద్యమకారులను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వ ఉద్యమకారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని తెలిపారు.

## శ్రీవాసవి సేవాదళ్ ఆధ్వర్యంలో అమావాస్య సందర్బంగా అన్నదాన కార్యక్రమం..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల గ్రామం మెయిన్ రోడ్ లో శుక్రవారం శ్రీ వాసవి సేవాదళ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో శ్రీ వాసవి సేవాదళ్ సభ్యులు పడకంటి వెంకటేశం,తోట బిక్షపతి,పల్ల నాగరాజు,ఉప్పల రమేష్,ఉప్పల నాగరాజు,శివ కుమార్,శ్రీనివాస్, రాజు, సాయిలు,చక్రి,నందు గౌడ్,అరవింద్,సతీష్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ ఆలయ 6వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ..





ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపల్ పరిధి చర్చ్ గాగిల్లాపూర్ లోని చైతన్య కాలనీలో శుక్రవారం శ్రీ అభయాంజనేయ ఆలయ 6వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ.ఈ సందర్భంగా ఆలయంలో ప్రతేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, శంకర్ నాయక్, మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ సంజీవ రెడ్డి,సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, కుంటి నాగరాజు, జక్కుల శ్రీనివాస్ యాదవ్, ప్యాక్స్ వైస్ చైర్మన్ నల్తురి క్రిష్ణ, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, నాయకులు మొర అశోక్,కొర్ర రవీందర్ నాయక్,శ్రీనివాస్, నరేందర్ నాయక్, మల్లేష్,శివ నాయక్, కాలనీ సభ్యులు ఫణి తేజ,శ్రీహరి,శ్రీనివాస్, సుబ్బరాజు,బీవీ రావు, రాంబాబు,వెను,దీపు, శ్రీకాంత్,ప్రజా ప్రతినిధులు, నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు,తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు..**



**ప్రజావినికిడి,(శంషాబాద్):జులై 5:**
శంషాబాద్ మండల తొండు పల్లి గ్రామానికి చెందిన దొడ్డే నర్సింహులు శుక్రవారం సాయంత్రం 5 గంటల సమయంలో పిర్యాది తండ్రి దొడ్డే నర్సింహులు తండ్రి బాలయ్య ,75 సంవత్సరాలు శంషాబాద్ మండలం తొండుపల్లి గ్రామం కుటుంబ కలహాల కారణంగా జులై 04 న సాయంత్రం 5:00 గంటల సమయంలో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇంటి నుంచి వెళ్లి పోయాడని అదే రోజు 22:54 గంటలకు ఫిర్యాదుదారుడు తన తండ్రి నర్సింహ మొబైల్ నంబర్ 9553491641కి కాల్ చేసినప్పుడు స్విచ్ ఆఫ్‌లో ఉందని గమనించాడు. వెంటనే ఫిర్యాదుదారుడు అతని కుటుంబ సభ్యులు అతని తండ్రి నర్సింహ కోసం చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువుల ఇళ్లలో వెతికారు, కాని అతని తండ్రి తిరిగి రాలేదు తప్పిపోయిన వ్యక్తి యొక్క వివరాలు: ఎత్తు 5.5” అడుగులు, రంగు: సాధారణ తెలుపు రంగు చొక్కా ధరించి మరియు అతను తెలుగు భాష మాట్లాడతాడు అతని తండ్రి కోసం వెతికిన తరువాత,శుక్రవారం రోజు ఫిర్యాదుదారుడు పిఎస్‌కి వచ్చి అవసరమైన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించాడు ఇట్టి విషయం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునామని ఇన్స్పెక్టర్ శంషాబాద్ నరేందర్ రెడ్డి తెలిపారు.

# బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలి..

**సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్...**



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
గోదావరి పరివాహక ప్రాంతంలోని,అలాగే తెలంగాణలో ఉన్న బొగ్గు గనులను తెలంగాణ కంపెనీ ఆణిముత్యం సింగరేణికి కేటాయించకుండా వేలం ద్వారా కేటాయిస్తామని అందులో సింగరేణి కూడా పాల్గొనాలని చెప్పెడం సిగ్గుచేటని బొగ్గు గనులను ప్రైవేట్ పరం చెయ్యడాని నిరసిస్తూ నేడు మోడీ దిష్టిబొమ్మను జగద్గిరిగుట్ట ఐలమ్మ విగ్రహం వద్ద దగ్ధం చెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే టోల్ ధరలు పెంచి ప్రజలను ఇబ్బందికి గురిచెయ్యడమే కాకుండా నేడు బొగ్గు గనులను ప్రైవేట్ వారికి దక్కేలా వేలం వెయ్యడం ద్వారా సింగరేణికిదక్కకుండాచెయ్యడంఅన్యాయమని,సింగరేణికి బొగ్గు గనులు రాకపోతే రాబోయే 10 సంవత్సరాల్లో సింగరేణి కనుమరుగయ్యే ప్రమాదం ఉందని అలా జరిగితే మొత్తం బొగ్గు గనులు ప్రైవేట్ పరం అయ్యి విద్యుత్తు భారం ప్రజల పై పడుతుందని కావున అలాంటి నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ప్రజలు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రైవేటికరణ వల్ల జరిగే నష్టాన్ని గుర్తించి వ్యతిరేక పోరాటాలను నిర్వహిస్తేనే ప్రజలు ఇబ్బందులకు లోనుకారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇదే విదంగా మొండి వైఖరి వ్యవహరిస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్,ఏఐటీయూసీ అధ్యక్షుడు శ్రీనివాస్, మునిసిపల్ అధ్యక్షుడు రాములు,సీపీఐ నాయకులు సహదేవ్ రెడ్డి,ఇమామ్, యువజన సంఘం నాయకులు బాబు,నర్సింహారెడ్డి, రవి,వెంకటేష్, సీపీఐ నాయకులు సామెల్,ముసలెయ్య,ఆశయ్య,యాకన్న, యాదగిరి,లక్ష్మణ్, యాగంటి తదితరులు పాల్గొన్నారు.

## అనునిత్యం ప్రజలకు అందుబాటులోకి ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : శంభీపూర్ క్రిష్ణ..





ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు శుక్రవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.సంబంధిత అధికారులతో మాట్లాడిసమస్యలుపరిష్కరిస్తామన్నారు.


## సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది:ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



బాధిత తండ్రి యాదయ్య కి 1,00,000 రూపాయల ఎల్.ఓ.సీ.అందజేస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
నాగోల్ డివిజన్ పరిధిలోని సాయి భవాని నగర్ నందు నివాసం ఉంటున్న శివకుమార్ కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తలకు గాయలయ్యాయి.అయితే వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి ని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 1,00,000(ఒక లక్ష రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ,పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి,చెరుకు ప్రశాంత్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి,కాటపాకా రవి,ఇటికల యాదగిరి,నిఖిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటు ఎసిబికి పట్టుబడ్డ ఇంజనీరింగ్ ఏఈ



ప్రజావినికిడి,(రాజేంద్రనగర్):జూలై 5,
రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి కార్యాలయంలో ఇంజనీరింగ్ ఏఈ లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులు పట్టుకున్నారు.శుక్రవారం నాడు రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి కార్యాలయంలో ఏసిబి డిఎస్పీ మజీద్ అలీ ఖాన్ వివరాలను తెలిపారు.కాంట్రాక్టర్ మూజాఫరుద్దీన్ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని 11వ వార్డు ఆదర్శనగర్ లో 6.5 లక్షలతో చేపట్టారు.ఈ క్రమంలో సిసి రోడ్డు పనుల నిధులు మంజూరు చేయాలని ఏఈ బలవంత్ రెడ్డిని కొరగా అతను 24వే రూపాయల లంచం డిమాండ్ చేశాడని చివరకు 15వేల రూపాయలకు బేరసారాలు కూదరడంతో కాంట్రాక్టర్ ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో శుక్రవారం రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి కార్యాలయంలో ఏఈ చాంబర్లో 15వేల రూపాయలను ఇస్తుండగా ఎసిబి అధికారులు దాడులు జరిపి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. బలవంత్ రెడ్డిని అదుపులోకి తీసుకొని వారి ఇంట్లో కూడా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కేసు నమోదు చేసుకొని పూర్తిస్థాయిలో విచారిస్తున్నట్లు తెలిపారు.

అనునిత్యం ప్రజలకు అందుబాటులోకి ఉంటూ

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

: శంభీపూర్ క్రిష్ణ..





ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు శుక్రవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.సంబంధిత అధికారులతో మాట్లాడిసమస్యలుపరిష్కరిస్తామన్నారు.

## భవాని నగర్, చిత్తారమ్మ దేవినగర్ లో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి లోనిగాజులరామారం డివిజన్ భవాని నగర్ మరియు చిత్తరమ్మ దేవి నగర్ పరిధిలో కేంద్ర అలాగే రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు జన్ సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి నుంచి జన్మదినం సందర్భంగాబిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి విచ్చేసి మొక్కలను నాటడం జరిగింది.అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ,నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు మన ఇంట్లో పెద్దవారి పేరుపై ఒక చెట్టు నాటాలని కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ప్రతి వాడలో ప్రతి బూతులో చెట్లు నాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు సాయినేత రవికాంత్ సింగారం మల్లేష్ మురళీకృష్ణ గోపాలకృష్ణ ప్రతాప్ రెడ్డి ఆదిశేషు నర్సింగ్ రావు పండు మణికుమార్ వెంకటసుబ్బయ్య వెంకటేశ్వర్లు రాంరెడ్డి సత్యనారాయణ రాజు, ప్రభాకర్,సంతోష్ నవీన్ భరత్ సునీల్ పాటిల్ లక్ష్మణ్ మల్లేష్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## భవాని నగర్ లో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ రావుల శేషగిరి..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని భవాని నగర్ లో శు క్రవారంబిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలపై స్థానిక కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిటీ మెంబెర్స్ కాలనీలో పెండింగ్ లో వున్నా రోడ్స్ మరియు అమ్మవారి టెంపుల్ నందు గల బోర్ పనిచేయటం లేదని తెలపటం జరిగింది.ఈ సమస్యమీద సానుకూలంగా స్పందించి సంబంధింత అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమములో కాలనీ ప్రెసిడెంట్ గోపాలకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ నర్సింగ్ రావు,ప్రతాప్ రెడ్డి , పాండు,ఆదిశేషు, వెంకట సుబ్బయ్య , రాంరెడ్డి, సత్యనారాయణ, మణికుమార్, మహేందర్ , రాజు ,వెంకటేశ్వర్లు కిషన్ డివిజన్ బిజెపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి సాయి నేత రవికాంత్ సింగారం మల్లేష్ మురళీకృష్ణ ప్రభాకర్ రాజు సంతోష్ నవీన్ భరత్ సునీల్ పాటిల్ లక్ష్మణ్ మల్లేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పలు కాలనీలలో నెలకొన్న సమస్యలపై పాదయాత్ర..

### రామ్ రెడ్డి నగర్ ను అభివృద్ధి చేసే బాధ్యత నాది... సురేష్ రెడ్డి..





ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ పరిధిలోనిరాంరెడ్డి నగర్ లో శుక్రవారం బస్తి కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు.. రామ్ రెడ్డి నగర్ లో నెలకొన్న పలు సమస్యల పరిష్కారం కొరకు పాదయాత్ర చేసి సమస్యలను అడిగి తెలుసుకున్న డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి.ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ, త్వరలోనే పెండింగ్ లోఉన్న మిగిలి పోయిన పనులను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పలు కాలనీలో నెలకొన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకుంటూ అత్యవసరమైన సమస్యలను వెంట ఉన్న అధికారులతో సత్వరమే పరిష్కరించేలా చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,సీనియర్ నాయకులు, జిహెచ్ఎంసి అధికారులు,వాటర్ వర్క్ అధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## బీజేవైఎం రాష్ట్ర పిలుపుమేరకు కలెక్టరేట్ ముట్టడి..

- శుక్రవారం రోజు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ దగ్గర నిరుద్యోగుల నిరసన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు బొక్కా నరసింహారెడ్డి
- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దయానంద్ యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి అశోక్ కుమార్ ప్యాట





ప్రజావినికిడి,(షాద్ నగర్): ఈ సందర్భంగా అశోక్ కుమార్ ప్యాట మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రం వచ్చి10 సంవత్సరాలు పూర్తయిన ఇంకా తెలంగాణలో ఉన్నటువంటి యువత ఉద్యోగాల కోసం కొట్లాడాల్సినటువంటి పరిస్థితి..గతంలో 10 సంవత్సరాలు నిరుద్యోగులను దగా చేసినటువంటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జుట్టులో నుంచి ఊడిపడ్డట్టుగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుంది. ఈరోజు కేవలం నిరుద్యోగుల యువత కష్టంతో అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ ఈరోజు నిరుద్యోగులను పట్టించుకోనటువంటి పరిస్థితి,గతంలో 25 వేల తో మెగా డీఎస్సీ వేస్తా అన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు మాట తగ్గుతుంది గ్రూప్ 2 గ్రూప్ 3 పోస్టులను పెంచుతానని అలాగే గ్రూప్1 కట్ ఆఫ్ 1:50 నుండి 1:100 పెంచాలని నిండు అసెంబ్లీలో గత ప్రభుత్వం మీద గల మెత్తినటువంటి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఎందుకు ఈ రోజు నోరు మీద పడటం లేదు ఇదేనా మీకు నిరుద్యోగుల పైన ఉన్నటువంటి చిత్తశుద్ధి. ఈ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించి జాబ్ క్యాలెండర్లు వెంటనే విడుదల చేయాలని భారతీయ జనతా యువమోర్చా డిమాండ్ చేస్తుంది ఒకవేళ నిరుద్యోగ సమస్యలను పరిష్కరించకపోతే యావత్ తెలంగాణలో ఉన్నటువంటి మంత్రులను ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నాం ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని బీజేవైఎం ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు రందీర్ గౌడ్,అసెంబ్లీ కన్వీనర్ పుట్నాల సాయి,కో కన్వీనర్ సుబ్రహ్మణ్యం, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి శివ,వెంకటేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల తీరు మారట్లేదు

:జక్క యాదగిరి..




ప్రజావినికిడి,(ఎల్బీనగర్): శుక్రవారం ఎల్బీనగర్ చౌరస్తాలో ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షుడు,బిఎస్పి ఎల్బీనగర్ ఇన్చార్జ్ అయిన జక్క యాదగిరి ఆందోళన కార్యక్రమం చేపట్టారు.ఆయన మాట్లాడుతూ, రెండున్నర దశాబ్దాల నుండి ప్రైవేట్ స్కూలులు, విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ,పేద మధ్యతరగతి కుటుంబీకులను పీల్చి పిప్పి చేస్తున్న గాని, ప్రైవేట్,కార్పొరేట్ విద్యా సంస్థలు ఇచ్చే, మామూళ్లకు అలవాటు పడిన ప్రభుత్వాలు ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవట్లేదని అన్నారు.అలాగే విద్యార్థి సంఘాలు కూడా మొక్కుబడిగా ప్రతి సంవత్సరం ప్రైవేటు స్కూల్స్ ను, సంవత్సరానికి ఒకటి రెండు రోజులు బంద్ చేస్తూ వాళ్ళ ఉనికిని కాపాడుకోవడానికి మాత్రమే ప్రయత్నిస్తున్నారు కానీ, శాశ్వత పరిష్కారం దిశగా మాత్రం ప్రయత్నించట్లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం1994లో జీవో 1 ప్రకారం, 2008లో జీవో నెంబర్ 90,91,92 ప్రకారం ప్రైవేట్ విద్యాసంస్థలు పాటించాల్సిన నియమాలు ప్రత్యేకంగా పేర్కొన్నాయి.కానీ ఏ ఒక్క ప్రైవేట్ విద్యాసంస్థలు గాని ఈ జీవో నెంబర్ల ప్రకారం నడుచుకోవట్లేదు. ఎంత పెద్ద ప్రైవేట్ విద్యాలయమైన అడ్మిషన్ ఫీజు 500 మించి తీసుకురాదు. కానీ అడ్మిషన్ ఫీజు 500 నుండి 50 వేల రూపాయల దాకా వసూలు చేస్తున్నారు. ఫీజులు సంవత్సరానికి 30 వేల నుండి మూడు లక్షల దాకా వసూలు చేస్తున్నా కానీ పట్టించుకోవట్లేదు.ఏ ప్రైవేట్ విద్యాలయాల్లో బుక్స్,యూనిఫామ్, టైలు,బెల్టులు అమ్మరాదు కానీ విచ్చలవిడిగా అమ్ముతున్న మండల విద్యాధికారులు,జిల్లా విద్యాధికారులు చోద్యం చూస్తున్నారే గాని తమకు పట్టనట్టు ప్రవర్తిస్తున్నారు.దీనికి ముఖ్య కారణం ప్రైవేట్ స్కూలులు విద్యాధికారులకు మామూలులు లక్షల్లో రూపాయలు అందజేస్తున్నారు కాబట్టి,ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవట్లేదని విద్యార్థుల తల్లిదండ్రులు బాధపడుతున్నారు.ఈ ప్రైవేట్ స్కూలు చేసే దోపిడిని అరికట్టడానికి ప్రయత్నిస్తామని జక్క యాదగిరి మాట్లాడారు. రాష్ట్రంలో గాని దేశంలో గాని,ఉచిత విద్య, ఉచిత వైద్యం అందిస్తే పేదరికం అనేది ఉండదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఎఫ్ కన్వీనర్ వినయ్, స్వామి అనగల్ల,అనిల్ యాదవ్,ఎర్ర అశోక్, సత్యం చారి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కీలక సమావేశం

## ఆరుగురు ఎమ్మెల్యేలు డుమ్మా..

హైదరాబాద్:జూలై 05,ప్రజావినికిడి:

తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ కీలక సమావేశానికి పలువురు ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టడం చర్చనీయాంశంగా మారింది. దీంతో, వారంతా పార్టీ మారుతున్నారా? అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరో వైపు.. జీహెచ్ఎంసీ మేయర్, డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాసం పెట్టేందుకు బీఆర్ఎస్ కార్పొరేటర్లు రెడీ అయ్యారు.కాగా, తెలంగాణ భవన్‌లో నేడు హైదరాబాద్ నగర కార్పొరేటర్లు, ఎమ్మెల్యేల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యేలు మినహా కార్పొరేటర్లు అందరూ హాజరయ్యారు. ఈ సందర్భంగా రేపటి కౌన్సిల్ సమావేశానికి కార్పొరేటర్లు, నగర ఎమ్మెల్యేలు తప్పనిసరిగా హాజరుకావాలని అధిష్టానం ఆదేశించింది. రేపు మేయర్, డిప్యూటీ మేయర్ తమ పదవుల నుంచి తప్పుకోవాలనే డిమాండ్‌ను బీఆర్ఎస్ కార్పొరేటర్లు వినిపించనున్నారు. ఈ క్రమంలోనే మేయర్, డిప్యూటీ మేయర్లపై అవిశ్వాసం పెట్టేందుకు కార్పొరేటర్లు రెడీ అయ్యారు.

అయితే, రేపటి సమావేశంలో కౌన్సిల్ హాల్‌లోనే బైఠాయించాలని వారు నిర్ణయించుకున్నారు.



మరోవైపు.. సంఖ్యా బలం చూసుకుంటే తమకే మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు దక్కుతాయని బీఆర్ఎస్ కార్పొరేటర్లు చెబుతున్నారు. దీంతో, రేపటి సమావేశం ఆసక్తిగా మారే అవకాశం ఉంది.

ఈ సమావేశంలో మాజీమంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్, మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్ , సుధీర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కాలేరు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇదిలా ఉండగా.. ఈరోజు జరిగిన సమావేశానికి హైదరాబాద్‌కు చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హాజరుకాకపోవడంతో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సమావేశానికి మాధవరం కృష్ణారావు, అరికేపూడి గాంధీ, కేపీ వివేకానంద, మర్రి రాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ లక్ష్మారెడ్డి, , గూడెం మహిపాల్ రెడ్డి హాజరు కాలేదు. దీంతో, వీరు పార్టీ మారుతున్నారా? అనే చర్చ మొదలైంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

## తొలి దేశీయ స్మార్ట్ టివి ఆపరేటింగ్ సిస్టంను టెస్ట్ చేస్తున్న రిలయన్స్!

హైదరాబాద్:**జూలై 05,ప్రజావినికిడి:**
రిలయన్స్ ఇండస్ట్రీస్ దీపావళి నాటికి టెలివిజన్‌లను వాణిజ్యపరంగా ప్రారంభించడం కోసం దేశంలో మొట్టమొదటి దేశీయంగా అభివృద్ధి చేసిన స్మార్ట్ టెలివిజన్ ఆపరేటింగ్ సిస్టమ్ ని పరీక్షించడం ప్రారంభించిందని ఇద్దరు పరిశ్రమ అధికారులు తెలిపారు.
గూగుల్ ఆండ్రాయిడ్ ప్లాట్‌ఫారమ్‌పై ఆధారపడిన జియో టివి ఓఎస్, సామ్సంగ్ టైజెన్ ఓఎస్, ఎల్జీ వెబ్‌ఓఎస్, స్కైవర్త్ కూలిటా ఓఎస్, హిసెన్స్ గ్రూప్ విడా ఓఎస్ అగ్ర టెలివిజన్ తయారీదారు ఓఎస్ తో పోటీపడుతుంది. రిలయన్స్ తన టివి ఓఎస్‌ని కొన్ని హోమ్ గ్రోన్ టివి తయారీదారులకు ఫీడ్‌బ్యాక్, ఫిక్స్ బగ్‌ల కోసం, బీటా టెస్టింగ్ కోసం అందించిందని ఎగ్జిక్యూటివ్‌లు తెలిపారు.రిలయన్స్ తన స్వంత జియో ఓఎస్ ని నడుపుతున్న పూర్తి హై డెఫినిషన్ స్మార్ట్ టెలివిజన్‌లను లాంచ్ చేస్తుంది. ఇతర స్వదేశీ టెలివిజన్ తయారీదారులతో లైసెన్సింగ్ ఒప్పందాలను కుదుర్చుకుంటుంది. రిలయన్స్ బిపిఎల్, రీకనెక్ట్ బ్రాండ్‌ల క్రింద స్మార్ట్ టీవీలను విక్రయిస్తోంది. ఈ మోడల్స్ ఎక్కువగా ఎంట్రీ లెవల్ సెగ్మెంట్‌లో ఉంటాయి.గ్లోబల్ లీడర్‌ల నుండి పోటీ ఉన్నప్పటికీ, భారతీయ చిన్న బ్రాండ్‌లతో భాగస్వామ్యం చేయడం ద్వారా జియో టివి ఓఎస్ అడాప్షన్(స్వీకరణను) పెంచాలని రిలయన్స్ యోచిస్తోంది.

# ఏపీ పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తాం

## మీడియాతో ముఖ్యమంత్రి చంద్రబాబు చిట్ చాట్



అమరావతి **జూలై 05,ప్రజావినికిడి:**
ఐదేళ్లలో ఏపీ పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు ఏపీ సీఎం చంద్రబాబు. గత ఐదేళ్లలో రాష్ట్రానికి సరిదిద్ద లేనంత నష్టం జరిగిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాన్ని బాగు చేస్తుందని అన్నారు. రెండు రోజుల పాటు డిల్లీ పర్యటన లో ఉన్న ఆయన ప్రదానితో సహా పలువురు కేంద్ర మంత్రులను కలసి ఎపికి చేయూత ఇవ్వవలసిందిగా కోరారు.. ఇక పర్యటన ముగించుకుని హైదరాబాద్ కు బయలుదేరుతున్న సమయంలో ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు..ఏపీ గ్లోబల్ లీడర్ గా తయారు చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. దక్షిణాదిలో ఏ రాష్ట్రానికి లేనన్ని గొప్ప వనరులు ఏపీకి ఉన్నాయి.. కృష్ణా గోదావరి నదులు రాష్ట్రం గుండా వెళ్తున్నాయి.. ఒక్క గోదావరి నది నుంచి 3 వేల టీఎంసీల నీరు సముద్రం పాలు అవుతుంది.. ఆ నీటిని వినియోగించుకుంటే దక్షిణాది మొత్తానికి నీటిని ఇవ్వొచ్చని తెలిపారు.కేంద్రం నుంచి ఎలాంటి పదవులు ఆశించలేదు.. పదవుల కోసం డిమాండ్ చేయలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. వాజ్ పేయి హయాంలో 7 మంత్రి పదవులు ఇస్తామన్న తీసుకోలేదు.. ఒక్క స్పీకర్ మాత్రమే తీసుకున్నామన్నారు. డిప్యూటీ స్పీకర్ పదవి అడగలేదు.. వాళ్ళు ఇస్తామనలేదని తెలిపారు. తమకిచ్చిన మంత్రి పదవుల పట్ల తాము సంతోషంగా ఉన్నామని అన్నారు. మరోవైపు.. ఐదేళ్ల జగన్ పాలన వల్ల అమరావతి ప్రాముఖ్యత తగ్గింది.. అమరావతికి ప్రాముఖ్యత తీసుకు వచ్చేలా పనిచేస్తామన్నారు. ఐదేళ్లలో ప్రభుత్వ పరంగా కావాల్సిన మౌలిక వసతుల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. దశల వారిగా నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు చంద్రబాబు.ఐదేళ్లలో శాశ్వత అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు భవనాలు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో నైపుణ్య గణన చేపడతామని.. అందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. అంతేకాకుండా.. మానవ వనరులను మూలధన వనరులుగా మార్చి సంపద సృష్టిస్తామని చెప్పారు. అమరావతి నిర్మాణం నిరంతర ప్రక్రియ.. మరోవైపు.. తెలంగాణ సీఎం రేవంత్ తో సమావేశంలో ఇరు రాష్ట్రాలకు ప్రాధాన్యత ఇస్తూ సమస్యలు పరిష్కరించుకోవలనేది తమ లక్ష్యమని తెలిపారు. ఏపీలో పెట్టుబడులకు ఇబ్బంది లేదు.. ఈ ఏడాది దావోస్ కి వెళ్తా.. ఏపీకి పెట్టుబడులు తెస్తామని చంద్రబాబు చెప్పారు.

# ఎమ్మెల్సీలు ఏకగ్రీవం



అమరావతి **జూలై 05,ప్రజావినికిడి:**
ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా సి.రామచంద్రయ్య, పి.హరిప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఇద్దరి నుంచి మాత్రమే నామినేషన్లు రావడంతో ఎన్నిక ఏకగ్రీవమైందని రిటర్నింగ్ అధికారి ప్రకటించారు.సార్వత్రిక ఎన్నికలకు ముందు ఎమ్మెల్సీలుగా ఉన్న సి.రామచంద్రయ్య, షేక్ మహ్మద్ ఇక్బాల్ వైసిపి కి రాజీనామా చేసి టీడీపీ లో చేరారు. వారిలో ఇక్బాల్ ఎమ్మెల్సీ పదవికీ రాజీనామా చేయగా, రామచంద్రయ్యపై అనర్హత వేటు పడింది. దాంతో ఖాళీ అయిన రెండు ఎమ్మెల్సీ స్థానాలు ప్రస్తుతం ఉప ఎన్నికలు లేకుండానే ఏకగ్రీవమయ్యాయి.టీడీపీ సీనియర్ నేత సి.రామచంద్రయ్యకు ఎన్‌డీఏ కూటమి మరోసారి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించింది. మరో స్థానాన్ని జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు రాజకీయ కార్యదర్శిగా ఉన్న పి.హరిప్రసాద్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు.

# కొత్తగా వచ్చే పారిశ్రామికవేత్తలతో ఫ్రెండ్లీగా ఉండండి: మంత్రి నారా లోకేశ్

**ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రి లోకేశ్ సమీక్ష**
**హాజరైన ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ ఉన్నతాధికారులు**
**కొత్తగా వచ్చే పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కలిగించాలన్న లోకేశ్**
**2019కి ముందు ఉన్న ఇన్వెస్ట్ మెంట్స్ పోర్టల్ పునరుద్ధరించాలని ఆదేశం**



అమరావతి **జూలై 05,ప్రజావినికిడి:**
ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు ఉండవల్లిలోని తన నివాసంలో కీలక సమీక్ష చేపట్టారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల ప్రస్తుత స్థితి, రాష్ట్రంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు గల అవకాశాలపై ఉన్నతాధికారులతో చర్చించారు.
రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలతోపాటు కొత్తగా రావడానికి ఆసక్తి చూపే పారిశ్రామికవేత్తల్లో నమ్మకాన్ని పెంపొందించడానికి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలో కొత్తగా ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలను ఆకర్షించడానికి మెరుగైన విధానాలతో నూతన ఐటీ పాలసీని తీసుకురానున్నామని, ఇందుకోసం పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.
ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగంలో పెట్టుబడుల పర్యవేక్షణకు గతంలో (2019కి ముందు) ఉన్న పోర్టల్ ను మరింత మెరుగ్గా తీర్చిదిద్ది అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. విశాఖపట్నంలో ఐటీ పరిశ్రమల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న ప్లగ్ అండ్ ప్లే ఇన్ ఫ్రాస్ట్రక్చర్ పై నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు.
అదేవిధంగా విశాఖ, పరిసరాల్లో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు ఆసక్తి చూపే పారిశ్రామికవేత్తలకు ఏమేరకు భూమి అందుబాటులో ఉందో పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగ పరిశ్రమదారులతో సమావేశమై వారి సమస్యలు, అవసరాలను తెలుసుకొని పరిష్కరించాలని, పారిశ్రామికవేత్తలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు.
ఈ సమావేశంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల కార్యదర్శి కోన శశిధర్, జాయింట్ డైరెక్టర్ (ప్రమోషన్స్) సూర్జిత్ సింగ్, ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ సీఈవో అనిల్ కుమార్, ఎపిటా జనరల్ మేనేజర్ విజయకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం స్మగ్లింగ్ లో పెద్ద తలకాయలు

# పట్టుకోవలసిందే

## డిప్యూటీ సీఎంపవన్ కల్యాణ్ ఆదేశం



అమరావతి **జూలై 05,ప్రజావినికిడి:**
ఎర్రచందనం స్మగ్లింగ్‌పై జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫోకస్ పెట్టారు. ఈ క్రమంలోనే శుక్రవారం అటవీ శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, ఎపిలో జరగుతున్న ఎర్ర చందనం అక్రమ రవాణా వెనక పెద్ద తలకాయలు ఉన్నాయని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. స్మగ్లరతో పాటు వాళ్లను వెనకుండి నడిపిస్తున్న వారిని కూడా పట్టుకోవాలని అధికారులకు సూచించారు. శేషాచలం అడవుల్లో కొట్టేసిన ఎర్రచందనం దుంగలను స్లగ్మర్లు ఎక్కడ దాచి పెడుతున్నారో తక్షణమే గుర్తించాలని పవన్ అధికారులను ఆదేశించారు.ఇకపై రెడ్ శాండిల్‌వుడ్ స్మగ్లింగ్‌పై సీరియస్ యాక్షన్ తీసుకోవాలని సూచించారు. ఎర్రచందనం స్మగ్లింగ్ వెనక ఎంత పెద్ద వారు ఉన్న వదలిపెట్టొద్దని ఆదేశించారు. అడవుల్లోని సహజ వనరులను కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు.

## జోరు వానలోనూ చంద్రబాబు ర్యాలీ

# తెలంగాణ కార్యకర్తల ఉత్సాహం...

**భారీ వర్షాన్ని లెక్కచేయకుండా బాబు కోసం ఎదురుచూసిన అభిమానులు**
**డప్పులు, కళాకారుల విన్యాసాలతో ర్యాలీగా ఇంటికి చేరిన చంద్రబాబు**
**నగరంలో పలుచోట్ల స్వాగత ఫ్లెక్సీల ఏర్పాటు**





హైదరాబాద్:**జూలై 05,ప్రజావినికిడి:**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత చంద్రబాబు నాయుడు తొలిసారి హైదరాబాద్‌కు వచ్చారు. దీంతో తెలంగాణ టీడీపీ నేతలు ఆయనకు స్వాగతం పలకడం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బేగంపేట విమానాశ్రయం నుంచి జూబ్లీహిల్స్‌లోని తన నివాసం వరకు ప్రజలకు అభివాదం చేస్తూ చంద్రబాబు ముందుకు సాగారు. రేపు సాయంత్రం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో ఆయన సమావేశం కానున్నారు. రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్ని వివిధ అంశాలపై చర్చిస్తారు. హైదరాబాద్‌లో ఓ వైపు భారీ వర్షం కురుస్తున్నప్పటికీ టీడీపీ కార్యకర్తలు దానిని లెక్క చేయకుండా ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఆయనను చూసేందుకు అభిమానులు వర్షంలోనే ఎదురు చూశారు. తన నివాసానికి ర్యాలీగా వెళ్లిన చంద్రబాబు టీడీపీ జెండాను చేతబట్టి కార్యకర్తలను ఉత్సాహపరిచారు. డప్పులు, కళాకారుల విన్యాసాలతో ర్యాలీ కొనసాగింది. నగరంలో పలుచోట్ల స్వాగత ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.



# సీబీఐ కోర్టులో కవితకు చుక్కెదురు... జ్యుడీషియల్ రిమాండ్



హైదరాబాద్:**జూలై 05,ప్రజావినికిడి:**
ఢిల్లీ మద్యం పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ రిమాండ్‌ను ట్రయల్ కోర్టు పొడిగించింది. ఆమె జ్యుడీషియల్ రిమాండ్‌ను రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టు జులై 18 వరకు పొడిగించింది. సీబీఐ కేసులో కవిత జ్యుడీషియల్ రిమాండ్ ఈరోజుతో ముగిసింది. దీంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమెను కోర్టులో హాజరుపరిచారు. మద్యం పాలసీ కేసులో కవిత ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. ఈ కేసులో కవితను సీబీఐ ఏప్రిల్ 11న అరెస్ట్ చేసింది. అంతకుముందే, ఈడీ ఆమెను అరెస్ట్ చేసింది. తీహార్ జైల్లో ఉన్న కవితను ప్రశ్నించిన సీబీఐ, ఆ తర్వాత అరెస్ట్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈడీతో పాటు సీబీఐ కేసులలో కవిత చాలాకాలంగా జైల్లో ఉన్నారు. ఆమె బెయిల్ పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ కోర్టులో తిరస్కరణకు గురవుతున్నాయి

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక







## కుమారి ఆంటీ ఫుడ్ స్టాల్‌కు

# సోనూసూద్..

**ఎలాంటి సాయం కావాలన్నా చేస్తానని హామీ!**

కుమారి ఆంటీ.. తెలుగు రాష్ట్రాల్లో ఈ పేరు తెలియని వారుండరు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో రోడ్ సైడ్ ఫుడ్ బిజినెస్ చేసుకునే ఆమె సోషల్ మీడియాలో రాత్రికిరాత్రే స్టార్‌గా మారిపోయారు. ముఖ్యంగా 'మీది మొత్తం థౌజెండ్ అయ్యింది. రెండు లివర్స్ ఎక్స్‌ట్రా' అనే డైలాగ్‌తో ఆమె చాలా క్రేజ్ సంపాదించుకున్నారు. ఈ డైలాగ్ పై చాలా మంది రీల్స్ కూడా చేశారు. దీంతో సామాజిక మాధ్యమాల్లో ఆమె ఫుడ్ స్టాల్ ఒక్కసారిగా ఫేమస్ అయిపోయింది. ఈ క్రమంలో ఆమె ఫుడ్ స్టాల్‌కు ప్రముఖ నటులు, సెలబ్రిటీలు కూడా క్యూ కడుతున్నారు. తాజాగా రియల్ హీరో సోనూసూద్ కూడా కుమారి ఆంటీని ఆమె స్టాల్ వద్దకు వెళ్లి కలిశారు. శుక్రవారం మధ్యాహ్నం మాదాపూర్‌లోని ఐటీసీ కోహినూర్ పక్కన ఉన్న ఆమె ఫుడ్ స్టాల్‌ను సందర్శించి సర్‌ప్రైజ్ ఇచ్చారు. రియల్ హీరోను చూసిన కుమారి ఆంటీ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. సోనూసూద్ వచ్చిన విషయాన్ని తెలుసుకున్న అభిమానులు భారీగా అక్కడకు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆమెతో సరదాగా మాట్లాడారు సోనూసూద్. పంచ్‌లు వేస్తూ అందరినీ నవ్వించారు. మీ దగ్గర ఎలాంటి వంటకాలు దొరుకుతాయని ఆమెను సోనూసూద్ అడిగారు. తన వద్ద అన్ని రకాల వెజ్, నాన్‌వెజ్ ఫుడ్ దొరుకుందని కుమారి ఆంటీ చెప్పారు. అలాగే వెజ్ వెల రూ. 80 అని, నాన్‌వెజ్ రూ. 120 అని ఆమె తెలిపారు. దీనికి సోనూసూద్ తాను మాత్రం వెజ్ తింటానని అన్నారు. తనకు ఏదైనా డిస్కౌంట్ ఉంటుందా? అంటూ ఆమెను అడిగారు. దానికి కుమారి ఆంటీ మీకైతే ఫ్రీగా వడ్డిస్తానని అన్నారు. కరోనా సమయంలో ఎంతో మందికి సాయం చేసిన మీకు ఎంత పెట్టినా తక్కువే అంటూ ఆమె చెప్పుకొచ్చారు. ఆ తర్వాత కుమారి ఆంటీకి సోనూసూద్ ఫుడ్ సైతం సర్వ్ చేశారు. అనంతరం ఆమెను శాలువాతో సత్కరించి బొకే ఇచ్చారు. కాగా, సోనూసూద్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఫతే సినిమా త్వరలో విడుదల కానుంది. ఈ మూవీ ప్రచారంలో భాగంగా ఆయన హైదరాబాద్ వచ్చినట్లు సమాచారం.

# లావణ్యది బ్లాక్ మెయిలింగ్

**: లావణ్య ఆరోపణలపై రాజ్ తరుణ్ స్పందన**
**రాజ్ తరుణ్ తనను పెళ్లి పేరిట మోసం చేశాడన్న లావణ్య**
**నార్సింగి పోలీసులకు ఫిర్యాదు**
**లావణ్యతో రిలేషన్ నిజమేనన్న రాజ్ తరుణ్**
**2017లో ఆమె నుంచి విడిపోయానని వెల్లడి**



హీరో రాజ్ తరుణ్ తనను పెళ్లి చేసుకుంటానని మోసం చేశాడంటూ లావణ్య అనే యువతి నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేయడం తెలిసిందే. దీనిపై హీరో రాజ్ తరుణ్ స్పందించారు. ఇందులో తన తప్పేమీ లేదని, అందుకే ధైర్యంగా ముందుకు వచ్చి మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు.

గత రాత్రి తన తల్లి తలకు నూనె పెట్టిందని, ఉదయం నిద్ర లేవగానే ఈ విషయం తెలిసిందని, దాంతో స్నానం కూడా చేయకుండానే వివరణ ఇస్తున్నానని తెలిపారు. ఆ అమ్మాయిని తాను మోసం చేశాననడంలో నిజంలేదని అన్నారు.

అయితే, లావణ్యతో తాను రిలేషన్ లో ఉన్నది నిజమేనని, 2014 నుంచి 2017 వరకు తాము సంబంధంలో ఉన్నామని రాజ్ తరుణ్ వెల్లడించారు. ఆ తర్వాత తమ మధ్య ఎలాంటి శారీరక సంబంధం కానీ, మరే ఇతర సంబంధాలు కానీ లేవని స్పష్టం చేశారు. కానీ, లావణ్య తనను బెదిరిస్తుండేదని, అయితే తాను పరువు కోసం ఇవన్నీ భరించానని తెలిపారు. ఆ తర్వాత ఆమె డ్రగ్స్ వాడడం మొదలుపెట్టిందని, ఆమెపై డ్రగ్స్ కేసు కూడా ఉందని వివరించారు.

ఆ డ్రగ్స్ కేసు కూడా నేను పెట్టించానని ఆమె ఆరోపించింది... మరో అబ్బాయిని పెళ్లి చేసుకోవాలనుకుని ఆ విషయంలో పోలీస్ స్టేషన్ వరకు వెళ్లింది... దానికి సంబంధించిన ఎఫ్ఐఆర్ ను కూడా నేను సేకరించాను అని రాజ్ తరుణ్ వివరించారు.

అతడి పేరు మస్తాన్ సాయి... లావణ్యను చావగొట్టాడు... అతడిపై కేసు పెట్టి, మళ్లీ అతడితోనే ఉంటోంది... అది కూడా నా ఇంట్లో! నేను ఆ ఇంట్లోంచి బయటికి వచ్చేశాను. ఎందుకంటే... ఆమె అలవాట్లు, చేసే పనులు, ఆమె బుద్ధి ఏ రకంగానూ సమర్థనీయం కాదు... ఆమెది బ్లాక్ మెయిల్ చేసే స్వభావం అని ఆరోపించారు.

ఇక, తాను లావణ్యను గుడిలో పెళ్లి చేసుకున్నానని చెప్పడం పచ్చి అబద్ధం అని రాజ్ తరుణ్ కొట్టిపారేశారు. ఇండస్ట్రీలో అందరికీ తెలిసిన నిజం ఏమిటంటే.... నేను జీవితంలో పెళ్లి చేసుకోకూడదని నిర్ణయించుకున్నాను అని వెల్లడించారు. ఒకవేళ భవిష్యత్ లో పెళ్లి చేసుకోవచ్చేమో కానీ, ఇప్పటివరకు అయితే పెళ్లి ఆలోచన లేదని స్పష్టం చేశారు.

ఓసారి తాను పుట్టినరోజును ఇంటిపట్టునే ఉండి సెలబ్రేట్ చేసుకుందామనుకుంటే, లావణ్య తదితరుల గోల భరించలేక వాళ్లను తానే గోవా తీసుకెళ్లాల్సి వచ్చిందని రాజ్ తరుణ్ వాపోయారు. అక్కడ వాళ్లందరూ డ్రగ్స్ తీసుకున్నారని, తాను మాత్రం డ్రగ్స్ జోలికే వెళ్లలేదని స్పష్టం చేశారు. నాకు డ్రగ్స్ అలవాటు లేదన్న విషయం కాలర్ ఎగరేసి మరీ చెబుతానని అన్నారు.

తాను మొదట్లో షార్ట్ ఫిలింస్ కోసం హైదరాబాద్ వచ్చినప్పుడు లావణ్య తనకు పరిచయం అయిందని, అప్పట్లో తనకు చాలా సహాయం చేసిందని రాజ్ తరుణ్ చెప్పారు. మొదట్లో లావణ్య చాలా మంచి అమ్మాయని, తనకు చాలా సాయపడిందని, ఆ కృతజ్ఞతా భావంతోనే ఆమె ఎన్ని చేసినా భరించానని తెలిపారు. క్రమంగా ఆమెకు చెత్త స్నేహితులు ఏర్పడ్డారని, అప్పుడే ఆమె నుంచి విడిపోదామని భావించానని, కానీ ఆమె ప్రతిదానికీ మీడియా ఎదుటకు వెళతాను, కంప్లెయింట్ చేస్తాను అని బెదిరించేదని వివరించారు.

ఇక, కొత్త హీరోయిన్ మాల్వీ మల్హోత్రాకు, తనకు లింకు పెడుతూ లావణ్య చేసిన ఆరోపణలపైనా రాజ్ తరుణ్ బదులిచ్చారు. మాల్వీ మల్హోత్రా తనకు చాలా మంచి ఫ్రెండ్ అని వెల్లడించారు. లావణ్య ఎన్ని అబద్ధాలైనా చెబుతుందని, ఆమె ఏమైనా చెబుతుందని మండిపడ్డారు. మాల్వీ మల్హోత్రా సినిమా షూటింగ్ లకు హైదరాబాద్ వస్తే ఆమెకు నేనెందుకు ఆశ్రయం కల్పిస్తాను? అని రాజ్ తరుణ్ ప్రశ్నించారు. లావణ్యకు తన డబ్బులు కావాలని, తాను అక్కర్లేదని, అందుకే ఇలాంటి బెదిరింపులకు పాల్పడుతుందని పేర్కొన్నారు.

## ఒకే ఫ్రేమ్‌లో రజనీకాంత్, మోహన్ బాబు..

తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్, టాలీవుడ్ కలెక్షన్ కింగ్ మోహన్‌బాబు మధ్య స్నేహం ఎలాంటిదో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. సుదీర్ఘకాలంపాటు మంచి స్నేహితులుగా కొనసాగుతున్నారు. మోహన్‌బాబు చెన్నై వెళ్లినా, రజనీకాంత్ హైదరాబాద్ వచ్చినా ఒకరినొకరు కలుసుకోకుండా వెళ్లడం అనేది ఉండదు. పెదరాయుడు సినిమాలో కలిసి నటించిన తర్వాత ఇద్దరూ కలిసి మరో సినిమా చేసే అవకాశం రాలేదు. ఇక, వీరెప్పుడు కలిసినా వారిమధ్య స్నేహం విరబూస్తూ ఉంటుంది. తాజాగా, వీరిద్దరూ ఒకే విమానంలో పక్కపక్కన కూర్చుని ప్రయాణిస్తున్న ఫొటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఫొటోను షేర్ చేసిన మోహన్‌బాబు.. 'అప్పుడు ఇప్పుడు ఎప్పుడైనా స్నేహమేరా జీవితం' అని క్యాప్షన్ తగిలించారు. మోహన్‌బాబు ముఖాన్ని పట్టుకున్న రజనీకాంత్ స్మైలీఫేస్ కోసం పెదవులను విప్పుతున్నట్టుగా ఉన్న ఈ ఫొటోపై నెటిజన్లు కామెంట్లతో హోరెత్తిస్తున్నారు. సూపర్‌స్టార్‌ను, కలెక్షన్ కింగ్‌ను ఒకే ఫ్రేమ్‌లో చూడడం బాగుందంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## వయొలెన్స్‌కి ఇన్సూరెన్స్


సూర్య కోపంగా ఉంటే ఎలా ఉంటాడో చూశాం. కానీ కూల్‌గా ఉంటే ఇలా ఉంటారంటూ చూపిస్తున్నారు 'సరిపోదా శనివారం' సినిమా మేకర్స్. నాని హీరోగా నటిస్తున్న సినిమా ఇది.ఇందులో నాని పాత్ర పేరు సూర్య. గురువారం ఈ సినిమా నుంచి సూర్య సెకండ్ లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. "సండే టు ఫ్రైడే.. వయొలెన్స్‌కి ఇన్సూరెన్స్ (హింసకు బీమా) సూర్య' అంటూ తన సెకండ్ లుక్‌ను ఉద్దేశించి 'ఎక్స్'లో పేర్కొన్నారు నాని.అంటే... మిగతా రోజుల్లో కూల్‌గా ఉండే సూర్య శనివారం శత్రువుల భరతం పడతాడు. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో డీవీవీ దానయ్య, దాసరి కల్యాణ్ నిర్మిస్తున్న ఈ సినిమాలో ప్రియాంకా అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఆగస్టు 29న విడుదల కానున్న 'సరిపోదా శనివారం' సినిమాకు సంగీతం: జేక్స్ బిజోయ్, కెమెరా: జి. మురళి.



# కించపరిచిన వైద్యులకు సమంత రివర్స్ పంచ్!

ప్రమాదకర వైద్య విధానాలను సమర్థిస్తున్నారని వైద్యులు విమర్శించిన నేపథ్యంలో అగ్ర కథానాయిక సమంత రూత్ ప్రభు వివరణ ఇచ్చారు. తనను జైలుకు పంపాలని వ్యాఖ్యానించిన వైద్యునికి తనదైన శైలిలో సుదీర్ఘమైన కౌంటర్ ఇచ్చారు సామ్. వైరల్ వ్యాధులను నిర్వహించడానికి నెబ్యులైజర్ ద్వారా హైడ్రోజన్ పెరాక్సైడ్‌ను ఉపయోగించమని సమంత సోషల్ మీడియాల్లో అభిమానులకు సూచించింది. ఈ చికిత్స విధానానికి సంబంధించిన స్వీయానుభవాన్ని ఫోటో రూపంలో పోస్ట్ చేసింది. అయితే ఈ పోస్ట్ చాలామంది డాక్టర్ల దృష్టిని ఆకర్షించింది. డాక్టర్ సిరియాక్ అబ్బి ఫిలిప్స్ సహా చాలా మంది డాక్టర్లు దీనిపై స్పందించారు. ఈ పద్ధతి హానికరమైన పరిణామాలకు దారి తీస్తుందని అన్నారు. సమంత సూచనను వైద్యులు సరికాదని వ్యాఖ్యానించారు. ఆరోగ్యం - సైన్స్ గురించి తెలియని నటి అని కామెంట్ చేసారు. అయితే ఇప్పుడు సమంత వైద్యులకు తనదైన శైలిలో రివర్స్ కౌంటర్ ఇచ్చారు. సామ్ పూర్తి ప్రకటన సారాంశం ఇలా ఉంది. %--%గత రెండు సంవత్సరాలుగా నేను అనేక రకాల మందులను తీసుకోవలసి వచ్చింది. వైద్యులు సూచించిన ప్రతిదాన్ని నేను ప్రయత్నించాను. గొప్ప అర్హత కలిగిన వైద్య నిపుణులు సలహా ఇచ్చిన ప్రకారం.. వీటిలో చాలా చికిత్సలు ఖరీదైనవి కూడా. నేను దానిని భరించగలిగాను. కానీ ఇవి చాలా మంది సామాన్యులు భరించలేనివిగా ఉన్నాయి. వారందరి గురించి ఆలోచిస్తే నేను ఎంత అదృష్టవంతురాలిని అనే దాని గురించి నేను ఎప్పుడూ ఆలోచిస్తూ ఉంటాను. చాలా కాలంగా సంప్రదాయ వైద్య చికిత్సలు నా ఆరోగ్యాన్ని మెరుగ్గా చేయడం లేదు. ఖరీదైన వైద్యానికి నాకు మాత్రమే మంచి అవకాశం ఉంది. కానీ పని చేయడం లేదు. వారి వైద్యం ఇతరులకు బాగా పని చేస్తుందని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను. ఈ రెండు కారకాలు నన్ను ప్రత్యామ్నాయ చికిత్సల గురించి ఆలోచించడానికి దారితీశాయి. ట్రయల్ అండ్ ఎర్రర్ తర్వాత, నాకు అద్భుతంగా పని చేసే చికిత్సలను నేను కనుగొన్నాను. నేను సంప్రదాయ ఆరోగ్య సంరక్షణ కోసం వెచ్చిస్తున్న దానిలో కొంత భాగాన్ని దీని కోసం ఖర్చు చేస్తే చాలు.. నేను చెప్పినదే నిజం అని ఒకే చికిత్సను గట్టిగా సమర్థించేంత అమాయకురాలిని కాదు. గత రెండేళ్ళలో నేను ఎదుర్కొన్న, నేర్చుకున్న అన్నింటి కారణంగా నేను కేవలం మంచి ఉద్దేశ్యంతో సూచించాను. ముఖ్యంగా ఆ చికిత్సలు ఆర్థికంగా చితికిపోయేలా చేస్తాయి. చాలామంది వాటిని భరించలేకపోవచ్చు.

మనమంతా విద్యావంతులైన వైద్యులపై



ఆధారపడతాము. ఈ చికిత్సను 25 సంవత్సరాలుగా %ఌ=ఌూ%లో సేవలందించిన %వీఌ% అయిన అత్యంత అర్హత కలిగిన వైద్యుడు నాకు సూచించారు. అతడు సాంప్రదాయ వైద్యంలో తన విద్యను పూర్తి చేసిన తర్వాత, ప్రత్యామ్నాయ చికిత్సను సూచించడానికి జీవితాన్ని కేటాయించాడు. ఒక పెద్దమనిషి నా పోస్ట్‌పై నా ఉద్దేశాలపై బలమైన పదాలతో దాడి చేశారు. పెద్దమనిషి కూడా వైద్యుడనే అని అన్నారు. అతడికి నాకంటే ఎక్కువ తెలుసు అనడంలో సందేహం లేదు. అతడి ఉద్దేశాలు గొప్పవని నాకు కచ్చితంగా తెలుసు. అతడు తన మాటలతో రెచ్చగొట్టకుండా ఉంటే అది అతడి పట్ల దయగా ఉండేది.ముఖ్యంగా అతడు నన్ను జైలులో వేయాలని సూచించాడు.. పర్వాలేదు. ఇది సెలబ్రిటీలు ఉండే చోటు అని నేను అనుకుంటాను. నేను సెలబ్రిటీగా కాకుండా వైద్య చికిత్సలు అవసరమైన వ్యక్తిగా పోస్ట్ చేసాను. నేను కచ్చితంగా పోస్ట్ నుండి డబ్బు సంపాదించడం లేదు. లేదా ఎవరినీ ఆమోదించడం లేదు. సాంప్రదాయ ఔషధం వారి కోసం పని చేయనందున ఎంపికల కోసం వెతుకుతున్న ఇతరులకు నేను చికిత్స చేయించుకున్న అనుభవంతో ఒక ఎంపికగా సూచించాను. ముఖ్యంగా మరింత సరసమైన ఎంపికలు అవసరం. మందులు పని చేయనప్పుడు మనం వీటిని వదిలిపెట్టలేము. నేను కచ్చితంగా ఈ విధానాన్ని వదులుకోవడానికి సిద్ధంగా లేను...ఇది చెప్పిన పెద్దమనిషి లేదా డాక్టర్ విషయానికి వస్తే.. అతడు నా పోస్ట్‌లో నేను ట్యాగ్ చేసిన నా డాక్టర్‌ని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి ఉంటే బాగుండేది. ఇద్దరు అధిక అర్హత కలిగిన నిపుణుల మధ్య జరిగిన చర్చల నుండి నేను నేర్చుకోవడానికి ఇష్టపడతాను.నా ఆరోగ్యానికి సహాయపడిన చికిత్సల గురించి సమాచారాన్ని పంచుకునేంత వరకు, నా ఉద్దేశాలు ఇతరులకు సహాయం చేయడం మాత్రమే.. కాబట్టి నేను మరింత జాగ్రత్తగా ఉంటాను. ఎవరికీ హాని కలిగించడానికి కాదు. ఆయుర్వేదం, హోమియోపతి, ఆక్యుపంక్చర్, టిబెటన్ మెడిసిన్, ప్రాణిక్ హీలింగ్ మొదలైనవాటిని సూచించే చాలా మంది మంచి వ్యక్తులు నాకు అండగా ఉన్నారు. నేను వాటన్నింటినీ విన్నాను. నేను కేవలం ఇలాంటిదే చేస్తున్నాను. నా కోసం పనిచేసినదాన్ని ఒక ఎంపికగా చేసుకోవాలని చెప్పడం .. ఆరోగ్య సమస్యలతో ఇబ్బందిపడే మనలాంటి చాలా మందికి ఆ సహాయం అవసరమని నాకు తెలుసు. ప్రతి చికిత్సకు అనుకూలంగా అలాగే వ్యతిరేకంగా మాట్లాడేవారు ఉన్నారు. వైద్య విధానంలో పరిపూర్ణత గురించి తెలుసుకుని మంచి సహాయాన్ని కనుగొనడం సామాన్యులకు కష్టం... అని కూడా సమంత అన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613